DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, డిసెంబర్ 19, 2025

# రవివర్మ హత్యపై భగ్గుమన్న భద్రాద్రి

- గోదావరి బ్రిడ్జిపై భారీ రాస్తారోకో
- మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన
- నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల డిమాండ్
- ఏఎస్పీ హామీతో సద్దుమణిగిన నిరసన

11లో








# గురువింద గురువా..!

## అక్కతో ఆటలొద్దు.. అదుపు తప్పావో అంతు చూస్తా



- నీది ఊసరవెల్లి చరిత్ర
- కబ్జాకోరుగా దగాకోరుగా చలామణి
- కవితక్క జోలికొస్తే నీ భవిష్యత్తు ఖతమే
- బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఎన్నో కుట్రలు చేశావు
- కేసీఆర్ ని సైతం తిట్టావు
- గుంటనక్క మెప్పు కోసం మళ్లీ కుతంత్రాలు మొదలెట్టావ్
- నువ్వో రాజకీయ వ్యభిచారివి
- విద్యాసంస్థల మాటున దోపిడీకి తెర లేపావ్
- ఆడబిడ్డపై అవాకులు చవాకులు పేలుతున్నావ్
- మానుకోట కేంద్రంగా నీ సిగ్గులేని బతుకు బండారం బహిర్గతం చేస్తాం
- దెయ్యాన్ని మెప్పించేందుకు వేదాలు వల్లిస్తున్నావా..
- గర్జించిన శ్రీకాంత్ గౌడ్
- ఎమ్మెల్సీ రవీంద్ర రావు లక్ష్యంగా ఘాటైన వ్యాఖ్యలు

కవితక్కకు కరుడుగట్టిన అభిమాని.. ఆమె జోలికి ఎవరొచ్చినా ఎండ గట్టే వైఖరి.. అక్క కోసం ఎంతటి వారినైనా ఎదిరించి తత్వం.. విద్యార్థి నాయకునిగా బలమైన ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉండే బహుజన బిడ్డ నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను పోషించారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న శ్రీకాంత్ గౌడ్ బి ఆర్ ఎస్ నుండి కవితను సస్పెండ్ చేశాక ఆమె వెన్నంటే ఉంటూ ఆమెపై జరుగుతున్న అనైతికమైన దాడులు అనుచితమైన వ్యాఖ్యలను తిప్పికొడుతూ అనునిత్యం శ్రమిస్తూ వస్తున్నారు. కవిత కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే ఆయన ఆమె పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారి అంతు చూసే దిశగా అడుగులు వేస్తారు. అందులో భాగంగానే ఇటీవల ఎమ్మెల్సీ రవీంద్ర రావు కేసీఆర్ కుమార్తె కవితలు లక్ష్యంగా చేసుకుని అవాకులు చవాకులు పేలడంతో శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కవితపై ఆయన చేసిన వ్యాఖ్యలకు తీటైన సమాధానం ఇస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం మానుకోట రాజకీయాల్లో మంటలు రేపుతున్నాయి.

డీడీ 9 వార్త, తెలంగాణ బ్యూరో

వివరాలు 2లో

# ప్రజాస్వామ్యానికి పాతర

- రాజకీయ విలువలు కనుమరుగవుతున్నాయి
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు చాలా దారుణం
- రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు
- సింగరేణిని ప్రైవేటు వారికి అప్పగించే కుట్ర జరుగుతోంది
- జనం బాట కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

13లో



# ఇసుక దందా కోసమే చెక్‌డ్యాం బ్లాస్ట్ చేసిండ్లు

- చెక్‌డ్యాంలు వద్దని ఆనాడే మంథని ఎమ్మెల్యే చెప్పిండు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకే కుట్రలు
- చిత్తశుద్ధి ఉంటే విచారణ చేసి దోషులను శిక్షించాలె
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

9లో





- నీది ఊసరవెల్లి చరిత్ర
- కబ్జాకోరుగా దగాకోరుగా చలామణి
- కవితక్క జోలికొస్తే నీ భవిష్యత్తు ఖతమే
- బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఎన్నో కుట్రలు చేశావు
- కేసీఆర్ ని సైతం తిట్టావు
- గుంటనక్క మెప్పు కోసం మళ్లీ కుతంత్రాలు మొదలెట్టావ్
- నువ్వో రాజకీయ వ్యభిచారివి
- విద్యాసంస్థల మాటున దోపిడీకి తెర లేపావ్
- ఆడబిడ్డపై అవాకులు చవాకులు పేలుతున్నావ్
- మానుకోట కేంద్రంగా నీ సిగ్గులేని బతుకు బండారం బహిర్గతం చేస్తాం
- దెయ్యాన్ని మెప్పించేందుకు వేదాలు వల్లిస్తున్నావా..
- గర్జించిన శ్రీకాంత్ గౌడ్
- ఎమ్మెల్సీ రవీంద్ర రావు లక్ష్యంగా ఘాటైన వ్యాఖ్యలు

# గురువింద గురువా..!



## అక్కతో ఆటలొద్దు.. అదుపు తప్పావో అంతు చూస్తా

**కవితక్కకు కరుడుగట్టిన అభిమాని.. ఆమె జోలికి ఎవరొచ్చినా ఎండ గట్టే వైఖరి.. అక్క కోసం ఎంతటి వారినైనా ఎదిరించి తత్వం.. విద్యార్థి నాయకునిగా బలమైన ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉండే బహుజన బిడ్డ నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను పోషించారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్న శ్రీకాంత్ గౌడ్ బి ఆర్ ఎస్ నుండి కవితను సస్పెండ్ చేశాక ఆమె వెన్నంటే ఉంటూ ఆమెపై జరుగుతున్న అనైతికమైన దాడులు అనుచితమైన వ్యాఖ్యలను తిప్పికొడుతూ అనునిత్యం శ్రమిస్తూ వస్తున్నారు. కవిత కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే ఆయన ఆమె పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారి అంతు చూసే దిశగా అడుగులు వేస్తారు. అందులో భాగంగానే ఇటీవల ఎమ్మెల్సీ రవీంద్ర రావు కేసీఆర్ కుమార్తె కవితలు లక్ష్యంగా చేసుకుని అవాకులు చవాకులు పేలడంతో శ్రీకాంత్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. కవితపై ఆయన చేసిన వ్యాఖ్యలకు తీటైన సమాధానం ఇస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం మానుకోట రాజకీయాల్లో మంటలు రేపుతున్నాయి.**

**డీడీ 9 వార్త, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను లక్ష్యంగా చేసుకొని ఎమ్మెల్సీ రవీంద్రరావు చేసిన అనుచిత అహంకార పూరితమైన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతున్నాయి. ఆడబిడ్డపై అసభ్యకరంగా మాట్లాడిన ఆయన తీరును తెలంగాణ జాగృతి తీవ్రంగా ఎండగట్టింది. ఎమ్మెల్సీ చేసిన చౌకబారు వ్యాఖ్యల పట్ల జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితకు వ్యతిరేకంగా మాట్లాడిన గురువు పైనే విమర్శ నాస్త్రాలు సంధించారు. కనీసం గురువని కూడా చూడకుండా ఆయన అవినీతి బండారాలను వెలుగులోకి తెచ్చారు. అచ్చం గురువింద గింజకు సమాన పోలికలతో ఉండే రవీంద్రరావు బి ఆర్ ఎస్ లోని ఓ గుంట నక్క మెప్పు కోసం పడుతున్న తాపత్రయంపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ పార్టీలోనే దెయ్యాలను సంతృప్తి పరిచే క్రమంలో వేదాలు వల్లించే ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్సీ ఆడబిడ్డ అని చూడకుండా కవితపై చేసిన అహంకార పూరితమైన వ్యాఖ్యల నేపథ్యంలో ఎమ్మెల్సీకి శ్రీకాంత్ గౌడ్ ఇచ్చిన వార్నింగ్ ప్రస్తుతం మానుకోట రాజకీయాలలో రసవత్తరమైన పరిణామాలకు శ్రీకారం చుట్టబోతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరించే నైజం ఉన్న రవీంద్రరావు కవితపై ఇష్టారాజ్యంగా నోరు పారేసుకున్న నేపథ్యంలో తెలంగాణ జాగృతి ధీటైన సమాధానం ఇస్తుంది. ముఖ్యంగా శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్సీ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. ఊసరవెల్లి రాజకీయాలకు నిలువుటద్దంలా కనిపించే ఆయన ప్రజల పక్షాన పోరాడుతూ టిఆర్ఎస్ పార్టీలోని అనైతిక వ్యవహారాలను వెలుగులోకి తెస్తుండటంతో ఆ పార్టీలోని దయ్యాలు చిల్లరగాళ్లతో చిల్లర విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పదవుల కోసం నైతిక విలువలను సైతం దిగజార్చుకొని కేసీఆర్ సైతం తిట్టిపోసిన అవకాశవాద రాజకీయ నేత రవీంద్రరావు కవిత ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పార్టీలోని గుంటనక్కల మెప్పుకోసం కెసిఆర్ కుమార్తె అని కూడా చూడకుండా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ ఒక అవినీతి సామ్రాజ్యానికి వారసుడని




విమర్శించారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే రవీంద్ర రావు రాజకీయ భవిష్యత్తును బజారుకీడ్చే బాధ్యతను తాము తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఫిబ్రవరి 2న జరిగే జనయాత్రలో మానుకోట సాక్షిగా ఎమ్మెల్సీ రవీంద్రరావు అక్రమాలను వెలుగులోకి తేనున్నట్లు తెలిపారు. ఎన్నో అనైతికమైన కార్యకలాపాలకు పాపాలకు పాల్పడిన ఎమ్మెల్సీ అక్రమాల చిట్టాను జనయాత్ర వేదికగా విప్పబోతున్నట్లు శ్రీకాంత్ గౌడ్ విలేకరుల సమావేశంలో వెల్లడించిన నేపథ్యంలో మానుకోట రాజకీయాలు వేడెక్కనున్నాయి.

## డబ్బు కోసం ఎన్నో గబ్బు పనులు చేసావ్

ఎమ్మెల్సీ రవీంద్రరావుపై తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి గర్జించారు. కవితపై ఆయన చేసిన వ్యాఖ్యలకు సమాధానంగా ఎమ్మెల్సీ బతుకు బండారాన్ని బయటపెట్టారు. ఆయన చేసిన అక్రమాలను కుండబద్దలు కొట్టినట్లుగా చెప్పేశారు. బి ఆర్ ఎస్ పార్టీలో మేక వన్నె పులిలా ఆ పార్టీని భ్రష్టు పట్టించిన అనేక కార్యక్రమాల్లో కీలకంగా ఉన్న రవీంద్ర రావు వేదాలు వల్లించడం హాస్యాస్పదమన్నారు. 2018లో పాలకుర్తి సీటు ఇవ్వనందుకు కేసీఆర్ సైతం తిట్టిన విషయాన్ని మర్చిపోయావ్ అంటూ ప్రశ్నించారు. సీటు ఇవ్వనందుకు కేసిఆర్ కు వ్యతిరేకంగా ఉద్యమకారులతో సభ పెట్టించడం ఎన్నికల్లో పోటీ చేసేందుకు తెలంగాణ జన సమితి కోదండరాం తో చర్చలు చేయడం బిజెపి దగ్గర మోకరిల్లడం శంకర్ నాయక్ రెడ్యా నాయకులను ఓడించేందుకు కాంగ్రెస్ అభ్యర్థికి ఆర్థికంగా సహాయం అందించడం లాంటి అనేక అనైతికమైన చర్యలకు పాల్పడిన నువ్వు కవిత విమర్శించే స్థాయికి ఎదగలేదని ఎద్దేవా చేశారు. 2018 -19 లో నల్గొండ ఇన్చార్జిగా అవకాశం ఇస్తే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పార్టీ ఫండ్ జేబులో వేసుకున్న నీచమైన చరిత్ర నీదంటూ విమర్శించారు. ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని సర్వనాశనం చేయడం సొంత విద్యాసంస్థల ద్వారా గిరిజన బీసీ విద్యార్థులకు అన్యాయం చేయడం స్కాలర్షిప్పు మెక్కడం ఉద్యోగులకు జీతాలు ఎగ్గొట్టడం భూ కబ్జాలు ఫామ్ హౌస్ లు ఆడపిల్లల ఉసురుపోసుకోవడం 2014లో శంకర్ నాయక్ కు టికెట్ ఇప్పిస్తానని తొర్రూర్ లో 10 ఎకరాల మామిడి తోటను రాయించుకోవడం లాంటి ఎన్నో అనైతిక చర్యలకు పాల్పడిన చరిత్రనీదని అలాంటి నువ్వు కవితపై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తాటతీయడం గ్యారెంటీ అంటూ హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు: డిఎంహెచ్ఓ

**డిడి 9 వార్త**
**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో:**




గర్భస్త పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ చట్టం 1994 పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ రవి రాథోడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, MTP చట్టం గురించి ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు స్వచ్ఛంధ సంస్థలతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం, లింగ నిర్ధారణ కోసం, అబార్షన్ కోసం అర్హత లేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం కొని తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎంటిపీ చట్టం ప్రకారం ప్రత్యేక పరిస్థితులలో అర్హులైన వారికి అబార్షన్ కి గుర్తింపు పొందిన ఆసుపత్రులలో అవకాశం కల్పించిందన్నారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ శశి జ్యోత్స్న మాట్లాడుతూ జిల్లాలో గుర్తింపు లేని, అర్హత లేని వ్యక్తులు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం, ఎం టి పి కిట్స్ ద్వారా అబార్షన్ కు ప్రయత్నించడం వంటి విషయాలపైన ఆవేదన వ్యక్తం చేస్తూ అటువంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేయాలని పిహెచ్సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు.అడ్వైసరీ కమిటీ సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, రాజేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల లో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్ర స్థాయి సిబ్బందితో తరుచుగా సమీక్షా సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు.ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం మాట్లాడుతూ ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5 తేదీ లోపల ఫామ్ ఎఫ్ ప్రతులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యలయంలో సమర్పించాలని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ జిల్లాలో రిజిస్టర్ కానీ సెంటర్లను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ శశి జ్యోత్స్న, డాక్టర్ సారంగం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, సి డబల్యూ సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్లు శ్రవణ్, ప్రత్యూష జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె. ప్రసాద్, సి డి పి ఓ శిరీష యస్ జి ఓ వసుంధర, రాజు, లోక్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సహకారంతో ఎన్నికలు విజయవంతం

## - కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి డిసెంబర్ 18( డిడి 9 వార్త )**

జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆయా శాఖల అధికారులు సిబ్బంది సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసిన యని కలెక్టర్ రాహుల్ శర్మ అ న్నారు. ఎన్నికల నిర్వహణ కు సహకరించిన ఎంపీడీఓలు, డీపీఓతో పాటు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని గురువారం నాడు ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికలు ముగిసిన సందర్భంగా డీపీఓ, ఎంపీడీఓలు కలెక్టర్ రాహుల్ శర్మను శాలువతో సన్మానించి, విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు అందించిన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిపిఓ శ్రీలత, అన్ని మండలాల ఎంపిడిఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిత, జయశ్రీ, రాం ప్రసాద్,

తరుణి ప్రసాద్, వెంకటేశ్వర్లు, పవన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సమాజానికి ఉపయోగపడే అంశాలను ప్రజలకు అందించాలి

- **షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి**
- **-మంథనిలో అయ్యప్ప అనుగ్రహం లఘు చిత్రం ఆవిష్కరణ**



**మంథని, డిసెంబర్ 18 (డిడి 9 వార్త):**

సమాజానికి ఉపయోగపడే అంశాలను, సంఘటితం చేసే విషయాలను లఘు చిత్రాల ద్వారా ప్రజలకు అందించాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు,షార్ట్ ఫిల్మ్స్ మూవి మేకర్స్ ఫోరం అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు. గురువారం పట్టణంలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వారాహి క్రియేషన్స్ ద్వారా మంథని పట్టణానికి చెందిన రాయి వేణుగోపాల్ రచించి నటించిన అయ్యప్ప అనుగ్రహం లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. 11నిమిషాల 57 సెకండ్ల నిడివి గల ఈ లఘు చిత్రాన్ని మంథని పట్టణానికి చెందిన చరణ్ రాజ్ (చిన్న) చరవాణి తో మొత్తం లఘు చిత్రాన్ని తీసి తానే దర్శకత్వం వహించి ఎడిటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి, ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు బొగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతోపాటు వినోదాన్ని లఘు చిత్రాలు అందిస్తున్నాయన్నారు. నిడివి తక్కువ గల లఘు చిత్రాలకు స్మార్ట్ ఫోన్లు వచ్చాక విపరీతమైన ఆదరణ పెరిగిందన్నారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహద పడుతున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్, ఎస్ఎఫ్ మూవీ మేకర్స్ డైరెక్టర్ నారమల్ల కృష్ణ, మంథని పట్టణానికి చెందిన లఘు చిత్రాల నటీనటులు నార్ల విజయభాస్కర్, పుప్పాల సతీష్, అడిచర్ల కర్ణాకర్, ఆకుల అజయ్, బొమ్మకంటి మల్లేష్, చిన్నారి రాయి శరణ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**డి డి 9 వార్త ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో(డిసెంబర్ 18) న్యూస్ :**




సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం, రాజకీయ ఉద్రిక్తతలను సృష్టించే చర్యలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలను పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించ బోరని , భవిష్యత్తులో ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తే, వారిపై కఠినమైన, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు రాజకీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టే ఉద్దేశంతో, మహబూబాబాద్ మాజీ డిసిసి అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నివాస గేటుకు బీజేపీ పార్టీ జెండాలను కట్టారు, అదే విధంగా రాజకీయ వర్గాల మధ్య విభేధాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను ప్రచారం చేసినట్లు పోలీసుల దృష్టికి వచ్చినందున

ఈ ఘటన కారణంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండటంతో, సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగింది. ప్రజలు ఎలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# శాంతియుత వాతావరణం లో ఎన్నికలు

**భూపాలపల్లి డిసెంబర్ 18**
**( డిడి 9వార్త )**

జిల్లాలో నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలుగా పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, పోలీసు విభాగం కర్తవ్యనిష్ఠతో పనిచేయడం ఈ ఎన్నికల విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.

ఎన్నికల భద్రత కోసం అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, భూపాలపల్లి జిల్లా సిబ్బందితోపాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన సిబ్బందితో సహా 950 మందికి పైగా పోలీసు సిబ్బంది విడతల వారీగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజునుంచే జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు చేపట్టినట్లు వివరించారు.

జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్టుల్లో వాహనాలపై క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించడంతో పాటు గ్రామాలలో, రహదారులపై బాంబ్ స్కార్డ్ టీములతో లతో విస్తృతంగా నిఘా కొనసాగించామని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.8,400 నగదు, రూ.14 లక్షల విలువైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు, వివిధ చట్టవిరుద్ధ చర్యలకు సంబంధించి 107 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అదనంగా, గత ఎన్నికల్లో ఘర్షణలకు కారణమైన వ్యక్తులు, రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తులపై ముందస్తు చర్యలుగా 139 కేసుల్లో 377 మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు.

ఎన్నికల సమయంలో చలి, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కర్తవ్యదీక్షతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీసు విభాగం అందరూ సమన్వయంతో పనిచేయడంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అందుకు సహకరించిన వారందరికి ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.





# శబరిమలై యాత్రకు బయలు దేరిన అయ్యప్ప స్వాములు

- **అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన రామాలయ ప్రాంగణం.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో మాలా ధారణ అయ్యప్ప స్వాములు మాలవి రమణ కోసం శబరిమలై యాత్రకు బయలుదేరారు. బుధవారం రోజున మణికంఠ కుటీరం అయ్యప్ప స్వాములు ఇరుముడి వేసుకొని శబరి యాత్రకు అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ బయలుదేరారు. జిల్లా కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో మణికంఠ కుటీరం అయ్యప్ప స్వాములు ఇరుముడి ధరించారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలోని మాలాధారణ అయ్యప్ప స్వాములు మణికంఠ కుటీరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి సామూహిక బిక్షను స్వీకరించారు. రామాలయం నుండి బయలుదేరిన అయ్యప్ప స్వాములు ములుగు పట్టణం చివర వరకు అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ, స్వముల ఆట పాలతో మారుమ్మోగుతూ యాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో మణికంఠ కుటీరం గురుస్వాములు శ్రీమంతుల విగ్నేశ్వర చారి గురు స్వామి, వెల్దండి కిరణ్ కుమార్ గురు స్వామి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురు స్వామి, వాసు రెడ్డి స్వామి, ప్రశాంత్ రెడ్డి స్వామి, రాకేష్ రెడ్డి స్వామి, బాణాల రాజ్ కుమార్ స్వామి, స్వల్పాల శీను గురుస్వామి, రుద్రోజు ఆనందచారి గురుస్వామి, చందర్ గురుస్వామి, ములుగు అయ్యప్ప భక్త మండలి సభ్యులందరూ పాల్గొన్నారు.



# గిరిజన విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ నెల 29, 30, 31 తేదీలలో ఏటూరు నాగరంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థుల కోసం గురువారం తన ఛాంబర్‌లో క్రీడా సామగ్రి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐటిడిఏ భద్రాచలం పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 21 నుంచి 28 వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే 248 మంది విద్యార్థులకు సుమారు మూడు లక్షల రూపాయల విలువైన స్పోర్ట్స్ షూస్, నీ క్యాప్స్, స్పోర్ట్స్ కిట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు.

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్న ఆయన, కోచులు, పీఈటీలు విద్యార్థులను క్రమశిక్షణతో శిక్షణనిచ్చి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పి కే ఓ సి 2 ఎక్స్టెన్షన్ బ్లాక్ వేలం ఆపేయాలి

- **మినహాయించి సింగరేణికే కేటాయించాలి.**
- **గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల ద్వంద వైఖరి వ్యతిరేకించండి.**

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 19:**




సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశము ఈ రోజు గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో నాయకుడు ఐ కృష్ణ అధ్యక్షతన జరిగింది. సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న ఏఐటీయూసీ,ఐ ఎన్ టీ యూ సి, సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది వేలంలో పాల్గొని సింగరేణి బ్లాకులను సాధించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చింది. నేడు మణుగూరు పి కే,ఓ సి 2 ఎక్స్టెన్షన్ బ్లాక్ ను వేలంలోకి పోకూడదని ఆందోళనలకు పిలుపునిస్తోంది. ఒకవైపున బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూనే మణుగూరు పి కే,ఓసి 2 ఎక్స్టెన్షన్లో వేలంలో పోకూడదని మేము వేలానికి వ్యతిరేకమని అంటున్నారు మీరు దీనిలో కార్మికుల్ని గందరగోల పరుస్తున్నారు సూటిగా మీ వైఖరినీ ఒక్క మణుగూరు విషయంలోనేనా? నాలుగు బొగ్గు బ్లాక్ ల విషయంలో కూడానా !సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక మొదటి నుండి సింగరేణి బ్లాకులు సింగరేణికే చెందాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కార్మిక సంఘాలను కలుపుకొని పోరాడి సింగరేణి భవిష్యత్తుకు నాలుగు బ్లాక్ లను సాధించుకోవాలని సింగరేణి మనుగడను కాపాడుకొని భవిష్యత్తులో సింగరేణిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని సంస్థ అభివృద్ధిని భవిష్యత్తును కాపాడుకోవడానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమానికి కలిసి రావాలని కోరడం జరిగింది. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కూడా కలిసి రావాలని వారే ప్రధాన పాత్ర పోషించాలని కూడా వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది కానీ వారు మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోకుండా ఇవాళ ఐక్య ఉద్యమాలకు పిలుపు ఇవ్వడంలో అర్థం అంతర్యం ఏమిటో వారు కార్మికులకు వివరించాలి వారి ద్వంద వైఖరిని కూడా సింగరేణి కార్మిక వర్గం అర్థం చేసుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సింగరేణి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తుంది

మణుగూరు భవిష్యత్తు ప్రైవేట్ వారి చేతుల్లోకి పోకుండా అక్కడి పి కే,ఓసి 2 సింగరేణి కేటాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని, కార్మికుల కార్మిక సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరుతూ ఉన్నాము. మణుగూరు ప్రజల ఆందోళనలకు సంఘీభావం ప్రకటిస్తున్నాం !

ఈ సమావేశలో హెచ్ ఏం ఎస్,శాంతి స్వరూప్ ,ఐ ఎఫ్ టీ యూ,, నుండి ఐ కృష్ణ ,టీ ఎస్ యూ ఎస్,నుండి నీరటి రాజన్న,ఏ ఐ ఎఫ్ టీ యూ,నుండి జి రాములు.టీ ఎన్ టీ యూ సి,నిమ్మకాయల ఏడుకొండలు కార్మిక సంఘాల నాయకులు ,కే విశ్వనాథ్ మరియు ఎం పోషమల్లు, జి మల్లేశం, దుర్గం శ్రీనివాస్ ఎడ్ల రామచందర్, రత్న కుమార్, ఏం దామోదర్ రెడ్డి,పి రాజనర్సు పాల్గొన్నారు.

# ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



రైతులకు సకాలంలో ఎరువులు అందుటకు ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి రావడం జరిగిందని ఈ యాప్ ద్వారా పట్టా, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న రైతులు, కౌలు రైతులు, పట్టా లేని రైతులు కూడా ఈ అప్లికేషన్ ద్వారా ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసుకునే సమయంలో రైతులు తమ పట్టా పాస్ బుక్ నెంబర్, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా నెంబర్, పట్టా లేని రైతులు సాగు చేస్తున్న భూమి వివరాలు వారి ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేసుకున్న రైతులు ఆర్డర్ కన్ఫర్మేషన్ అవ్వగానే సమీప ఫెర్టిలైజర్ దుకాణం అలోకేషన్ అవుతుందని రైతులు వెంటనే మరుసటి రోజు సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా ఎరువులు తీసుకోవచ్చని తెలిపారు. సాగు చేసే ఎకరాల ఆధారంగా పలు విడుదలలో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని , ఎకరం విస్తీర్ణం సాగు చేసే రైతు ఒకే వాయిదాలో, ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు రెండు వాయిదాలలో, ఐదు నుంచి 20 ఎకరాల విస్తీర్ణం సాగు చేసే రైతులు నాలుగు వాయిదాలలో ఎరువు బస్తాలను తీసుకోవచ్చని, ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలన్నారు. ఈ మొబైల్ అప్లికేషన్ పై స్థానికంగా ఉండే మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏఈఓలకు అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందని సహకార సంఘాలకు, డీఎస్డిఎస్ సభ్యులు అండ్ ఆల్ ఫెర్టిలైజర్ షాప్ కీపర్స్ కి కూడా అవగాహన కల్పించడం జరిగింది ఆయన పేర్కొన్నారు. ఇతర సమాచారం కోసం రైతులు సమీప మండల అగ్రికల్చర్ ఆఫీసర్స్ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

# గిరిజన సంస్కృతికి దర్పణం 'ట్రైబల్ మ్యూజియం'

- **గురుకులం విద్యార్థినుల సందర్శన**

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్త)**

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు మరియు వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శమని భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. పద్మావతి పేర్కొన్నారు. గురువారం భద్రాచలంలోని ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియంను కళాశాల ఒకేషనల్ విద్యార్థినులు సందర్శించారు.

ఈ సందర్శనలో భాగంగా మ్యూజియంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను విద్యార్థినులు ఆసక్తిగా తిలకించారు. గిరిజనులు పూర్వం ఉపయోగించిన వేట పరికరాలు, వంట పాత్రలు, పురాతన వస్తువులను మరియు వారి కళారూపాలను పరిశీలించారు. ముఖ్యంగా గిరిజనుల విలక్షణమైన నివాస గృహాల నమూనాలు విద్యార్థినులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మ్యూజియం ప్రతినిధులు గిరిజన చరిత్రను, విశిష్టతను విద్యార్థినులకు వివరించారు.

ప్రిన్సిపాల్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ సుమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ క్షేత్రస్థాయి పర్యటనలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుస్తకాల్లో చదువుకున్న విషయాలను ప్రత్యక్షంగా చూడటం వల్ల గిరిజన వారసత్వంపై అవగాహన పెరిగిందని విద్యార్థినులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం




చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎల్ పిఎ మహాసభలు జయప్రదం చేయండి

**భూపాలపల్లి డిసెంబర్ 18 ( డిడి 9 వార్త )**



సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస చారి పిలుపునిచ్చారు. గురువారం నాడు జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం లో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. కి సందర్భంగా ఆయన మాట్లాడుతూ కి నెల 20 నా కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయడం కోసం జిల్లా లోని న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి.పి.సి.సి) లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ 80 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని, సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్ పిఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐఎల్ పిఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐఎల్ పిఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో రాజ్యాంగ విలువలు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు? మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై చర్చ ఉంటుందని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హైకోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షుడు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు హారవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎల్ పిఎ రాష్ట్ర నాయకులు పంచగిరి బిక్షపతి, మెరుగు రవీందర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బల్ల మహేందర్, లైబ్రరీ సెక్రటరీ అక్షయ, స్పోర్ట్స్ సెక్రటరీ ఇందారపు శివకుమార్, న్యాయవాదులు పుప్పాల శ్రీనివాస్, కూనూరు సురేష్, ఎదులాపురం శ్రీనివాస్, రఫీక్, చిరంజీవి, మధురాక్షి, తిరుమల, లావణ్య, వసంత, కవిత, సైండ్ల నాగరాజు, షేక్ మొయినుద్దీన్, ఆనందరావు, మడిపల్లి రజనీకాంత్, నీలం ప్రశాంత్, లతీఫ్, అనిల్, శ్రీనివాస్, రాజేందర్, కూనూరు రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మబ్బుల మధ్య మాయాజాలం... మంథనిలో మంత్ర ముగ్ధం చేసిన సూర్యుడు

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

మంథని పట్టణ ఆకాశంలో గురువారం ఉదయం ప్రకృతి తన కళాత్మకతను ఆవిష్కరించింది. పలుచని మబ్బుల తెరల మధ్య సూర్యుడు మసక వెలుగుతో ఉదయిస్తూ అపూర్వ దృశ్యాన్ని అందించాడు. సూర్య కాంతి చుట్టూ వలయంలా పరచుకొని, దూరంగా మరో కాంతి ప్రతిబింబం కనిపించడంతో ఆకాశం అంతా మాయాజాలంగా మారింది.

ఈ అరుదైన దృశ్యాన్ని చూసిన పట్టణవాసులు కాసేపు ఆగి సూర్యుడిని తిలకిస్తూ మంత్ర ముగ్ధులయ్యారు. పలువురు తమ మొబైల్ ఫోన్లలో ఈ క్షణాలను బంధించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. తేమతో నిండిన వాతావరణం, ధూళి కణాల ప్రభావంతో కాంతి విక్షేపణ జరిగి ఈ విధమైన అద్భుత దృశ్యం ఏర్పడినట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి ఇచ్చిన ఈ ప్రత్యేక ఉదయ కానుక మంథని ప్రజలకు రోజంతా గుర్తుండిపోయే మధుర అనుభూతిని మిగిల్చింది.

### రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# నూతన ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మానం

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త)**




మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన రామగిరి మండలంలోని నూతన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు రామగిరి మండల కేంద్రంలోని సెంటేనరి కాలనీ టౌన్‌లోని INTUC శ్రీపాద భవనంలో గురువారం రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటేనరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. నూతన ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.

మండలంలో 10 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. పన్నూర్ చిందం మహేష్ - ఉప సర్పంచ్, కావేటి మల్లేశ్వరి, నవాబ్‌పేట: సర్పంచ్ - రొడ్డ మౌనిక కుమార్ ఉప సర్పంచ్ - ;A లావణ్య లద్నాపూర్: వనం రామచంద్ర రావు; ఉప సర్పంచ్ - అడ్డూరి శ్రీకాంత్, రాజాపూర్: పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య; ఉప సర్పంచ్ - కలవేన శ్రీకాంత్ ఆదివారం పేట: సంజీవ్; ఉప సర్పంచ్ - మేకల సునీత శ్రీశైలం 6)సుందిల్ల : ముస్కుల నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్: సదానందం 7)లొంకా కేసారం: వీరగోని రమాదేవి శ్రీనివాస్,8) బేగంపేట:ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్ 9)నాగేపెల్లి: ఉప సర్పంచ్ - ఏ. సతీష్ 10) చందనాపూర్ ఉప సర్పంచ్: చిగురు రజిత పలు గ్రామాల ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో సన్మానం పొందారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు మాట్లాడుతూ.... రామగిరి మండలంలోని మొత్తం 16 గ్రామ పంచాయతీలకు గాను 15 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, ఒక గ్రామ పంచాయతీ కోర్టు స్టే కారణంగా వాయిదా పడిందని తెలిపారు. ఎన్నికలు జరిగిన 15 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 10 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడం జరిగిందని, ఇందుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మిగిలిన ఐదు గ్రామ పంచాయతీలలో నాలుగు గ్రామ పంచాయతీలు ఇతర పార్టీలకు, ఒక గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ అభ్యర్థికి దక్కినట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాలపై సమగ్ర సమీక్ష అవసరమని, ఆయా గ్రామాలలో ఉన్న లోటుపాట్లను గుర్తించి రాబోయే ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ముందే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్ అభ్యర్థులతో కలిసి, మండల పార్టీ అధ్యక్షులు బాపన్న అధ్యక్షతన రెండు మూడు రోజుల్లో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. 23, 25 తేదీల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నందున, ఆలోపే లోటుపాట్లపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించాలని తెలిపారు. ఈ సమావేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను బాపన్న గారు సిద్ధం చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థికంగా బలపడగా, కాంగ్రెస్ పార్టీ తరఫున నిజాయితీగా పనిచేసిన అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయని, ఇది కూడా కొన్ని గ్రామాల్లో ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిందని తెలిపారు. అయినప్పటికీ నైతికంగా కాంగ్రెస్ పార్టీ గెలిచినట్టేనని స్పష్టం చేశారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతుందని, రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందువల్ల గ్రామ స్థాయిలో ప్రజలతో మరింత మమేకమై పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక విషయంలో ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని, శ్రీధర్ బాబు సూచనల మేరకే అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఇద్దరు లేదా ముగ్గురు ఆశావహులు ఉండటంతో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పార్టీ ప్రయోజనాల కోసమే నిర్ణయాలు తీసుకున్నామని వివరించారు*. పన్నూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడంలో సహకరించిన గణపతి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవించి ఆయన పోటీ నుంచి తప్పుకోవడం వల్లే భారీ మెజారిటీతో గెలుపు సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే ముస్త్యాల వంటి గ్రామాల్లో కూడా పార్టీ నాయకులు ఓపికతో వ్యవహరించి ఉంటే విజయం సాధ్యమయ్యేదని వ్యాఖ్యానించారు. రాబోయే ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ శ్రేయస్సు కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని, అవకాశాలు రాని వారు ఓపికతో ఎదురుచూస్తే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు అన్ని విభాగాల నాయకులు మహిళా లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త)**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ సింగరేణి సంస్థ RG3 GM సుధాకర్ రావు సహకారంతో రాజాపూర్ గ్రామ మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సర్పంచ్ , ఉపసర్పంచ్ మరియు రాజాపూర్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో మరిన్ని మంచి పనులతో గ్రామాన్నీ అభివృద్ధి పథంలో దూసుకుకపోయేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని వారు సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డ్ సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేటి రవి, మాటేటి శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు నరహరి సంతోష్, కాల్వ మహేష్ మరియు రాజాపూర్ గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాఘవపూర్ సర్పంచ్ తాడిచెట్టు చామంతి శ్రీకాంత్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

పెద్దపల్లి నియోజకవర్గం లోని రాఘవపూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన తాడిచెట్టు చామంతి శ్రీకాంతులు సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వారికి గురువారం ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్య, కుమారస్వామి, రామస్వామి, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన టిటిఎస్ అంతర్గాం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు రవి నాయక్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 18 (డి డి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన అంతర్గాం స్వతంత్ర సర్పంచి అభ్యర్థి గా గెలిచిన ఆంగోత్ రవి నాయక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ విద్యావేత్త, యువ నాయకుడు టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రవి నాయక్ వారి మిత్ర బృందంతో పార్టీలోకి రావడం చాలా ఆనందకరమని, రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఏ పార్టీ నుండైనా కావచ్చు, స్వాతంత్ర అభ్యర్థులైన కావచ్చు, మా పార్టీలో చేరుతున్నారని దానికి కారణం గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, గెలిచినటువంటి సర్పంచి అభ్యర్థులు గ్రామాన్ని అభివృద్ధి చెందించాలంటే వారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధించవచ్చు అనే ఉద్దేశంతో ప్రతి సర్పంచ్ అభ్యర్థి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ లోఉండి గెలిచినటువంటి సభ్యులను, పార్టీలోకి వచ్చినటువంటి సభ్యులను ఆహ్వానిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి నా మిత్ర బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాకు సహాయ, సహకారాలు అందించి మాకు తోడుగా ఉండి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా మాకు వెన్న అంటూ ఉంటారని నమ్మకంతో ఆంగోత్ పార్టీలో చేరడం జరిగిందని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిఆంగోత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టి టి ఎస్ అంతర్గాం సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రవి నాయక్, వారి మిత్ర బృందం, గ్రామ మహిళలు, పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోతు సూరి నాయక్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంఘాల వైఫల్యంతో పోరాటాలు సన్నగిల్లినయ్ కనుమరుగు కానున్న సింగరేణి కంపెనీ

**భూపాలపల్లి డిసెంబర్ 18 ( డిడి 9 వార్త )**

కార్మిక సంఘాల వైఫల్యాలతోనే కార్మికుల పోరాటాలు సన్నగిల్లాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య అన్నారు. గురువారం నాడు భూపాలపల్లి పట్టణం లోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తొమ్మిది కార్మిక సంఘాలు ఏకమై ఉద్యమ జేఏసీ కి రావాలని పిలుపునిచ్చిన రానిఏఐటీయూసీ, ఐ ఎన్ టియు సి లు ఇప్పుడు ఐక్యతారాగం అందుకోవడంలో మతులబ్ ఏమిటని ప్రశ్నించారు.

అక్టోబర్ 19 కంటే ముందు నుండి విప్లవ కార్మిక సంఘాలతో పాటు మిగతా కార్మిక సంఘాలను కలుపుకొని సేవ్ సింగరేణి, సింగరేణి పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు రావాలని లేఖలు రాసిన స్పందించని ఏఐటియుసి, ఐఎన్టియుసి లు గత, ప్రస్తుత, ప్రభుత్వాల హాయంలో జరిగిన బొగ్గు బ్లాక్ ల వేలం పాటల కు వ్యతిరేకంగా వీరు పోషించిన పాత్ర ఏమిటి, జాతీయ సంఘాలుగాఎందుకు అడ్డుకోలేకపోయారు అంటూ అ రెండు సంఘాలపై మండిపడ్డారు. మణుగూరు పీకే ఓసి 2, డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్ ను వేలం పాటల నుండి మినహాయించి సింగరేణికే బేషరతుగా కేటాయించాలని,

సింగరేణి పరిరక్షణ కోసం, సేవ్ సింగరేణి పిలుపుతో తొమ్మిది కార్మిక సంఘాలు, అక్టోబర్ 2025 నుండి దాదాపు 4,5, దఫాలుగా కలిసి వచ్చే కార్మిక సంఘాలతో, సింగరేణి గనుల వేలం పాటలు ఆపాలని, నాలుగు లేబర్ కోడ్స్, రద్దు చేయాలని, నూతన భూగర్భ ఘనలు ఏర్పాటు చేయాలని. తదితర కార్మిక వర్గం దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను, బిఎంఎస్, మినహాయించి నాలుగు జాతీయ కార్మిక సంఘాలను ఈ పోరాటాలకు పెద్దన్న పాత్ర పోషించాలని వచ్చి చర్చించాలని సింగరేణి పరిరక్షణకు ఐక్య పోరాటాలు శరణ్యమని కోరాయని. అయినప్పటికీ ఏఐటియుసి ఉలుకు పలుకు లేకుండా, రాసిన లేఖలకు వస్తామని గాని ,రామని గాని చెప్పకుండా దాటవేత ధోరణి అవలంబించిందన్నారు. ఓవైపు తొమ్మిది సంఘాలతో ఏర్పడ్డ సేవ్ సింగరేణి జేఏసీ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సింగరేణి లో ఉద్యమాలు చేస్తుండగా, అందరితో కలిసి రాకుండా వేరు కుంపటి పెట్టుకుని యజమాన్యం మెప్పుకోసం పోరాటం ఫోజులు కొట్టారని ఎ ద్దేవా చేశారు. వాస్తవానికి దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ లను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని, పైగా చిన్న సంఘాలతో మేము కలవడం ఏమిటని వాళ్లతో మేము ఉద్యమాల్లో పాల్గొనడం ఏమిటని విర్రవీగడం ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ పట్ల సింగరేణి పరిరక్షణ పట్ల వీరికున్న చిత్తశుద్ధి ఏ పాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవాలని అన్నారు , చిన్న కార్మిక సంఘాలని ఏ సంఘాలనైతే చులకన చేస్తున్నారో అవే కార్మిక సంఘాలు సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్రను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటియుసి నేతలు మరిచినట్టున్నారని, సింగరేణి బొగ్గు బ్లాకుల వేలం పాటలను వ్యతిరేకిస్తూ ఈ చిన్న సంఘాలే గత మూడు సంవత్సరాల కాలం నుండి ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సీఎండి, పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు, కొత్త గనులు పాత గనుల మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే బసవన్నల్ల లాగా తలలూపి వచ్చిన ఈ జాతీయ సంఘాల నేతలు, తెలంగాణ డిప్యూటీ సీఎం సింగరేణి బొగ్గు గనుల వేలంపాటలకు మేం వ్యతిరేకం కాదు అని ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘాల నాయకులు కార అంటూ విమర్శించారు. ఎలాగూ వీటిని అడ్డుకునే దమ్ము మాకు లేదని చెప్పుకోలేక రేపు వేలం పాటలు జరిగే అవకాశం ఎలాగూ ఉంటుంది గనుక, మణుగూరు పీకే ఓసి 2, డిప్ సైడ్ , కేంద్ర ప్రభుత్వ విధానాలకు లోబడి వేలంలో పాల్గొంటే, సింగరేణి తో సహా ఆదాని, మెగా కృష్ణారెడ్డి, ఏ ఎమ్మార్, తెలంగాణ జెన్కో కూడా పాల్గొంటాయి. ఎలాగూ పోరాడుతున్న సంఘాలతో వీళ్ళు కలవలేరు కనుక ఆపను లేరు కనుక ఇప్పుడు విశాఖ తరహాలో ఐక్యంగా ఉద్యమాలు చేయాలని పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. మేము పెద్ద పోరాటం చేశాం అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వినలేదు ఆ గనులను ఆపలేకపోయాం మేమే పోరాట వీరులం అని కార్మిక వర్గానికి చెప్పుకొని కార్మిక వర్గాన్ని తప్పుదోవ పట్టించడానికి, పబ్బం గడుపుకోవడం కోసం చేసే ప్రయత్నమే ఇది. తప్ప సింగరేణి పరిరక్షణ పట్ల వీరికి ఏ కోశానా చిత్తశుద్ధి లేదని, ఉంటే గనక తొమ్మిది కార్మిక సంఘాలు లేఖలు రాసినప్పుడే స్పందించేవారు సింగరేణి వ్యాప్తంగా ఒక మహోద్యమం నడిచేదని అయన అన్నారు . ఒంటెత్తు పోకడలతో, చిన్నవైన పెద్దవైన సింగరేణి పరిరక్షణ కోసం కలుపుకొని పోవాలనే నైతికత, జాతీయ కార్మిక సంఘాలకు ముఖ్యంగా ఏఐటియుసి లాంటి వారికి లేకపోవడం విచిత్రం. ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మికు ఉద్యమం అవసరమై ఉన్నది. చిన్న పెద్ద అనే ఈగోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నది. దీనికి అన్ని కార్మిక సంఘాలకు పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఒక బలమైన నిర్మాణం అవసరమై ఉన్నది. జాతీయ కార్మిక సంఘాలు ముఖ్యంగా ఏఐటియుసి సిఐటియు లు, లెఫ్ట్ ఓరియంటేషన్ కలిగిన కార్మిక సంఘాల పట్ల, పెద్ద సంఘాల మని వివక్ష విడనాడి ఇప్పటికైనా సింగరేణి పరిరక్షణ కోసం కలిసి రావాలని కోరుతున్నామని అన్నారు. . ఎన్ని పాలక వర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటీ యుసీతో పాటు జాతీయ సంఘాలు ఏవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం, రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను, రాష్ట్రంలో రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ చేసిన బొగ్గునిక్షేపాలున్న అన్ని బ్లాకులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ టు యు రాష్ట్ర నాయకుడు బి రాములు, టిఎస్ యుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నీరేటి రాజన్న, ఐ ఎఫ్ టు యు కుమారస్వామి వివిధ సంఘాల నాయకులు దాసరి జనార్ధన్ జైపాల్ సింగ్ చారువాక కాసర్ల ప్రసాద్ రెడ్డి నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# గిరిజన సంస్కృతికి నిలువుటద్దం 'ట్రైబల్ మ్యూజియం'

- **ఐటీడీఏ పీఓ బి. రాహుల్ కృషి అభినందనీయం**
- **మ్యూజియంను సందర్శించిన బెంగళూరు మీడియా బృందం**

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్త)**

గిరిజనుల జీవనశైలి, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసేలా ట్రైబల్ మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ కృషి అభినందనీయమని కర్ణాటక రాష్ట్రం బెంగళూరు కు చెందిన ప్రముఖ టీవీ న్యూస్ యాంకర్లు నందిని, ఉష ప్రశంసించారు.

గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని బెంగళూరు నుంచి వచ్చిన న్యూస్ యాంకర్లు, మీడియా జర్నలిస్టులు, ఎల్ఐసి ఏజెంట్లు, స్టోరీ రైటర్లు సందర్శించారు. మ్యూజియంలో గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, పాతకాలపు పనిముట్లు, కళాఖండాలు ఎంతో ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారని తెలిపారు.

అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి, ఆచారాలు యువతకు, చిన్నపిల్లలకు అర్థమయ్యేలా తెలుగులో, ఇంగ్లీషులో సమాచారాన్ని ప్రదర్శించడం వల్ల సందర్శకులకు పూర్తిస్థాయి అవగాహన కలుగుతోందని అన్నారు. మ్యూజియంలో ఉన్న కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాల చరిత్రను తమ న్యూస్ ఛానళ్లలో ప్రసారం చేసేందుకు ప్రయత్నిస్తామని



వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ నాగలక్ష్మి, ఎల్ఐసి ఏజెంట్లు మాలతి, గీత, మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుధవారంపేట గ్రామంలో సింగరేణి సర్వేకు అడ్డంకి

- భూములు–ఇండ్ల అంశంపై రైతులు, గ్రామస్తుల ఆగ్రహం



**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

బుధవారంపేట గ్రామపంచాయతీ పరిధిలో సింగరేణి సంస్థ చేపట్టిన సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు, ప్రజలు అడ్డంకి కల్పించారు. భూములు, ఇండ్లకు సంబంధించి స్పష్టత లేకుండా చర్యలు చేపడుతున్నారని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు, సింగరేణి సిబ్బందిని గ్రామస్తులు గురువారం వెనక్కి పంపించారు. ఈ సందర్భంగా రైతులు గ్రామస్తులు సర్వే చేస్తున్న అధికారులకు నిరసనగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 708 ఎకరాల వ్యవసాయ భూములు మరియు గ్రామంలోని ఇండ్లను స్వాధీనం చేసుకునేందుకు సింగరేణి సంస్థ సుమారు 15 సంవత్సరాల క్రితం నోటిఫికేషన్లు జారీ చేసి అవార్డు పాస్ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రకటించిన పరిహారం పై రైతులతో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో రైతులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల మేరకు అవార్డు రద్దయింది.

అనంతరం రెవెన్యూ అధికారులు టీఎం-33 ప్రక్రియ ద్వారా మోకా సర్వే నిర్వహించి కొంతమంది రైతుల భూములను మాత్రమే వారి పేర్లపై ఆన్లైన్‌లో నమోదు చేశారు. మిగిలిన రైతుల భూముల విషయంలో ఇప్పటికీ పరిష్కారం లభించలేదని రైతులు పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే ఇటీవల 88 ఎకరాల భూమిని అవార్డు చేసి స్వాధీనం చేసుకున్నట్లు, మరో 444 ఎకరాల భూమిని మాత్రమే తీసుకుంటామని హద్దులు నిర్ణయించినట్లు రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా, గ్రామపంచాయతీకి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, గ్రామసభ నిర్వహించకుండానే ఇండ్లకు నెంబర్లు వేయనున్నట్లు రాత్రి సమయంలో మైకుల ద్వారా ప్రకటించడం వివాదానికి దారితీసింది.

సర్వే కోసం వచ్చిన రెవెన్యూ శాఖ అధికారులు, సింగరేణి సిబ్బందిని గ్రామస్తులు అడ్డుకొని అభ్యంతరం తెలిపారు. భూములు, ఇండ్లపై స్పష్టమైన విధానం ప్రకటించకుండా, గ్రామాన్ని భాగాలుగా విభజించి చర్యలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. అదేవిధంగా గత 15 సంవత్సరాలుగా గ్రామంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, రైతుబంధు, రైతుబీమా, పంట రుణాలు వంటి ప్రభుత్వ ప్రయోజనాలు కూడా అందలేదని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు, ప్రజలు మాట్లాడుతూ, బుధవారంపేట గ్రామపంచాయతీ పరిధిలోని మొత్తం వ్యవసాయ భూములు, గ్రామాన్ని ఒకే విధానంలో పరిగణనలోకి తీసుకుని, సరైన పరిహారం అందించి ఆర్ & ఆర్ విధానం ద్వారా పునరావాసం కల్పించకపోతే, సింగరేణి చేపట్టే పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

# వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడుతున్నడు, ఇటీవల అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ



కౌన్సిలర్ కృష్ణ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి ,బోట్ల పోషం, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# 20,21 న జరిగే ఐ ఎఫ్ టి యు జాతీయ జనరల్ కౌన్సిల్ కు బయలుదేరిన రాష్ట్ర నాయకులు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

బీహార్ రాష్ట్రంలో నీ కేహల్గామ్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 20, 21 వ తేదీలలో జరగబోతున్నాయి. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాల లో పాల్గొని ఈ ప్రాంతం కార్మికుల సమస్యల పైన చర్చించడం కొరకు మంచిర్యాల జిల్లాలోని రాష్ట్ర నాయకులు బయలుదేరి వెళుతున్నారు. ఈ సందర్భంగా ఏ వెంకన్న ( ఐ ఎఫ్ టి యు) భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ 2023 ఏప్రిల్ లో తిరుపతి లో గత జాతీయ మహాసభల లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసిన పద్ధతిని చర్చించి కొత్త తీర్మానాలను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంటుంది. గతంలో తిరుపతి కేంద్రంగా జరిగిన ఐ ఎఫ్ టి యు జాతీయ మహాసభల లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి కార్మికుల పని



భద్రత, కార్మిక చట్టాల అమలు కోసం ,వేతనాల పెంపుదల, అవుట్సోర్సింగ్ కార్మికుల పర్మనెంట్ అంశాలలో పై పోరాటాలు చేసిన విధానాన్ని సమీక్షించి భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను రూపొందించడం కొరకు ఈ జనరల్ కౌన్సిల్ జరగబోతుంది గతంలో కొంతమేరకు విజయాలు సాధించిన ప్పటికి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేయాల్సిన అవసరం వుంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నూతన కోడ్స్ ను తీసుకురావడం వల్ల కార్మికులు హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు నెలకొల్పడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం లేదు. దేశంలోని నవరత్న, మినీరత్న, మహారత్న బిరుదులు పొందిన. ఈ దేశానికి లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చి పెట్టే పరిశ్రమలను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా కార్పొరేట్ సంస్థలు ఆధాని, అంబానీ ల కుబి అమ్మడం కొరకు ప్రయత్నిస్తున్నారు. కోల్ ఇండియాలో కూడా దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులను, బొగ్గు బ్లాక్ లను వేలం వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల లో 130 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కను మరుగు అయ్యే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రంలోని కహల్గాం లో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) జాతీయ జనరల్ కౌన్సిల్ జరగబోతుంది. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశాల లో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ చేయకుండా, కొత్త పరిశ్రమలను నెలకొల్పే విధంగా ఉద్యమాలు చేయడం, అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకోవడం కొరకు , రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని. ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. కనుక ఈ జాతీయ మహాసభల లో ఈ డిమాండ్స్ పైన తీర్మానాలు ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు ఈదునూరి నరేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, మేకల రామయ్య, దుర్గం వెంకటనారాయణ, సునర్కార్ రాజేష్, , తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన సుందిళ్ల ఉపసర్పంచ్ జనగామ సదానందం

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సుందిళ్ల ఉపసర్పంచ్ జనగామ సదానందం. ఈ కార్యక్రమంలో సుందిళ్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సుందిళ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణ పాల్గొన్నారు.



# ఘనంగా రామగిరి మండలంలో క్రిస్మస్ వేడుకలు

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలో క్రిస్మస్ వేడుకలను పాస్టర్ అశోక్ కన్నూరి ఎంసిపిఎఫ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ప్రెసిడెంట్ ఐతు. డేవిడ్, ఉపాధ్యక్షులు శనిగరపు జయరాజ్, జనరల్ సెక్రటరీ అశోక్.కన్నూరి, కోశాధికారి ఆరమల్ల.దైవకృపాకర్, సభ్యులు చెరుకు సుదర్శన్, కాసిపేట.జోసప్, మంథని. నవీన్, కాసిపేట.ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో ఆయుర్వేద ఉచిత వైద్య సేవలు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

సింగరేణి సేవా సమితి ఆర్జీ 1 ఆద్వర్యంలో డా: శ్రీ. విశ్వనాథ మహర్శి, ఆయుర్వేద స్పెషలిస్టు, మాత రిసెర్చి ఇనిస్టూట్, స్వచ్ఛంద సంస్థ, హైదరాబాదు వారి ఆద్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు శుక్రవారం రోజు ఉదయం 10.00 గం.ల నుండి సాయంత్రం 6.00 గం.ల వరకు నిర్వహించబడును. ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నందు ఆయుర్వేద స్పెషలిస్టు గారు ప్రత్యేకించి వివిధ వ్యాధులకు అనారోగ్య సమస్యలకు చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈవైద్య శిభిరము ఉచితముగా నిర్వహించుచున్నారు. మందులకు మాత్రం నామ మాత్రము వెల తీసుకొనబడును. వివరములకు డా: శ్రీ. విశ్వనాథ మహర్శి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం 9849574706 సంప్రదించగలరు.

ఈ అవకాశమును సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగించుకొనగలరని తెలియజేయజేయనైనది.

# సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణకు కల్వచర్ల గ్రామానికి ఆహ్వానం లేదు

- **రామగిరి మండల యువజన నాయకుడు బూరుగురాజు గౌడ్ ఆగ్రహం**



**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

సింగరేణి సంస్థ శుక్రవారం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి, రామగిరి మండలంలో సింగరేణి ప్రభావిత గ్రామమైన కల్వచర్ల గ్రామస్తులకు ఆహ్వానం ఇవ్వకపోవడం బాధాకరమని యువజన నాయకుడు బూరుగురాజు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి ప్రాజెక్టుల వల్ల ప్రత్యక్షంగా ప్రభావితమయ్యే గ్రామాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడమే ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యమని తెలిపారు. అలాంటి కార్యక్రమానికి కల్వచర్ల గ్రామాన్ని పక్కన పెట్టడం అన్యాయమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.

కల్వచర్ల గ్రామంలో వ్యవసాయ భూములు, నివాస ప్రాంతాలు సింగరేణి ప్రాజెక్టుల ప్రభావానికి లోనవుతున్నాయని పేర్కొంటూ, గ్రామస్తుల సమ్మతి లేకుండా తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో తీవ్ర సమస్యలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే కొంతమంది ఎంపిక చేసిన వ్యక్తులతో కాకుండా, ప్రభావిత గ్రామాలన్నింటినీ భాగస్వామ్యంగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం స్పందించి, కల్వచర్ల గ్రామస్తులకు అధికారిక ఆహ్వానం పంపించి, వారి అభిప్రాయాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్తులు, యువకులు కలిసి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామానికి చెందిన పలువురు యువకులు, గ్రామస్తులు ఆయనకు మద్దతుగా నిలిచారు.

# యువ శాస్త్రవేత్తల సృజనాత్మక ఆవిష్కరణలకు వేదిక

- **జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన**
- **వైజ్ఞానిక ప్రదర్శనకు సర్వం సిద్ధం.**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్-మానక్ కార్యక్రమాలు సంయుక్తంగా డిసెంబర్ 18, 19, 20 - 2025 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 18న నమోదు ప్రక్రియ, డిసెంబర్ 19న ప్రారంభోత్సవం, డిసెంబర్ 20న ముగింపు కార్యక్రమం నిర్వహించబడతాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్య పాఠశాలల నుంచి విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారని పేర్కొన్నారు.

“వికసిత్ మరియు ఆత్మనిర్భర్ భారత్ కొరకు స్టెమ్” అనే ప్రధాన అంశాన్ని ఆధారంగా చేసుకొని విద్యార్థులు క్రింది ఉప అంశాలపై తమ సృజనాత్మక ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించనున్నారు:సుస్థిరమైన వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, హరిత శక్తి (గ్రీన్ ఎనర్జీ), అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతలు, వినోదకరమైన గణిత నమూనాలు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, జల సంరక్షణ మరియు నిర్వహణ, ఉపాధ్యాయ ప్రదర్శనలు. ఈ ప్రదర్శనలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇన్స్పైర్ పథకం కింద ఎంపికైన 20 ప్రాజెక్టులతో పాటు, బాల వైజ్ఞానిక ప్రదర్శన కోసం సుమారు 500 ఎగ్జిబిట్లు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులచే నమోదు చేయబడినట్లు తెలిపారు. శుక్రవారం ప్రారంభ సమావేశంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, శనివారం సాయంత్రం ముగింపు సమావేశంతో ముగుస్తుందని, వివిధ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి ఏ. సిద్ధార్థ రెడ్డి వెల్లడించారు. ఈ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లా ప్రజలు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి బాల శాస్త్రవేత్తలను ప్రోత్సహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ తో పాటుగా డీసీఈబి కార్యదర్శి సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, శ్యాంసుందర్ రెడ్డి, రజిత, శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సోమారెడ్డి, లక్ష్మారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ మరియు స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దేవకి దేవి, ఉపాధ్యాయులు కందాల రామయ్య, శ్రీనివాసచారి, స్వరూప్ సింగ్, రవీందర్, యాకూబ్ రెడ్డి, సతీష్, శ్రీరంగం, రవీందర్, ముకుంద రెడ్డి, భాను ప్రకాష్, కిషోర్, జీవనప్రియ, లక్ష్మి, జమున, విక్రమ్, రవి, రాజేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# మెట్లు ఎక్కలేని అర్జీదారు వద్దకే వచ్చి వాంగ్మూలం నమోదు

- **మానవత్వం చాటుకున్న భద్రాచలం జడ్జి వి. శివనాయక్**

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్తా)**

న్యాయం అంటే కేవలం తీర్పులు ఇవ్వడమే కాదు, బాధితుల కష్టాలను అర్థం చేసుకోవడం కూడా అని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ మరోసారి నిరూపించారు. గురువారం భద్రాచలం కోర్టు ఆవరణలో చోటుచేసుకున్న ఒక సంఘటన అక్కడి వారందరినీ ఆకట్టుకోవడమే కాకుండా, న్యాయవ్యవస్థపై గౌరవాన్ని రెట్టింపు చేసింది.

**వివరాల్లోకి వెళ్తే...**



ఒక కేసు నిమిత్తం విచారణకు హాజరైన ఓ అర్జీదారుడు తీవ్ర అంగవైకల్యం కారణంగా కోర్టు మెట్లు ఎక్కి హాల్‌లోకి రాలేని పరిస్థితిలో ఉన్నాడు. బయట నిలబడి ఇబ్బంది పడుతున్న ఆ వ్యక్తి పరిస్థితిని గమనించిన న్యాయమూర్తి వి. శివనాయక్, వెంటనే స్పందించారు. ప్రోటోకాల్ పక్కన పెట్టి, స్వయంగా తానే కిందకు దిగివచ్చి ఆ అర్జీదారుని వద్దకు వెళ్లారు. అక్కడ కూర్చున్న స్థితిలోనే అతని వాంగ్మూలాన్ని నమోదు చేసి, అవసరమైన సంతకాలు తీసుకున్నారు. న్యాయమూర్తి చూపిన ఈ చొరవను చూసి అక్కడ ఉన్న న్యాయవాదులు, ఇతర అర్జీదారులు, కోర్టు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గతంలో కూడా అనారోగ్యంతో లేదా నడవలేని స్థితిలో ఉన్న పలువురు బాధితుల కోసం ఆయన అనేకసార్లు ఇలాగే కిందకు వచ్చి వాంగ్మూలాలు సేకరించడం గమనార్హం. న్యాయమూర్తి వి. శివనాయక్ చేస్తున్న ఇలాంటి పనులు సామాన్యులకు న్యాయస్థానాల పట్ల నమ్మకాన్ని పెంచుతున్నాయని న్యాయవాదులు కొనియాడారు.



# చిరు వ్యాపారికి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం...

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18(డిడి 9 వార్త);**

8వ కాలనీ అల్లూర్ ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల కు జనవరి 26 న న్యూ ఢిల్లీలో జరగబోయే గణతంత్ర వేడుకలో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాలసాని నిర్మల ఘనంగా సత్కరించటం జరిగింది..పీఎం స్వనిది పథకం ద్వారా రుణాలను పొంది సకాలంలో రుణాలను చెల్లించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 8వ కాలనీ అల్లూరు కి చెందిన చిరు వ్యాపారి నిర్మలకి కేంద్ర ప్రభుత్వం తరపున పిలుపు రావడం జరిగిందన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించిన బాలసాని నిర్మలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వ రుణాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,పోట్ల వెంకటి,లింగం నాయక్,గంధం శంకర్,ఐలవేని అనిల్ కుమార్,వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి ,నర్మద,అరెల్లి స్వరూప, రజిత,లు పాల్గొన్నారు....

# సాయి మందిరానికి రూ. 51 వేల విరాళం

- **శాశ్వత అన్నదానానికి దాతల ఉదారత**

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో వెలసియున్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గురువారం కావడంతో బాబా వారికి ఉదయం శాస్త్రోక్తంగా అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని స్వర్ణ ఆభరణాలతో అత్యంత సుందరంగా అలంకరించారు.

ఆలయంలో ప్రతిరోజూ నిర్వహించే శాశ్వత అన్నదాన కార్యక్రమానికి భద్రాచలం వాస్తవ్యులు పెండెం మోహన మురళీకృష్ణ పద్మావతి దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. వీరు రూ. 51,000/ నగదును విరాళంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణకు అందజేశారు. దాతల సేవా గుణాన్ని అభినందిస్తూ, కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి, బాబా వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, అర్చకులు శ్రీరామ్ శర్మ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.గురువారం మధ్యాహ్నం సుమారు 1200 మంది భక్తులు బాబా వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కేవలం భక్తులకే కాకుండా, స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రతి గురువారం క్రమం తప్పకుండా భోజన సౌకర్యం కల్పిస్తుండటం విశేషం.







# ఇసుక దందా కోసమే చెక్‌డ్యాం బ్లాస్ట్ చేసిండ్లు...

- చెక్‌డ్యాంలు వద్దని ఆనాడే మంథని ఎమ్మెల్యే చెప్పిండు
- గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్నిబదనాం చేసేందుకే కుట్రలు
- చిత్తశుద్ధి ఉంటే విచారణ చేసి దోషులను శిక్షించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

కాంగ్రెస్ నాయకులు తమ ఇసుక దందాను కొనసాగించుకునేందుకే అడవిసోమన్‌పల్లి మానేరుపై నిర్మించిన చెక్‌డ్యాంను బ్లాస్ట్ చేసి కూల్చివేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. గురువారం సాయంత్రం కూలిపోయిన అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను ఆయన పరిశీలించారు. అక్కడి నుంచే మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో వీడియో కాల్ మాట్లాడి చెక్‌డ్యాం పరిస్థితిని వివరించారు. చెక్‌డ్యాంతో అనేక మంది రైతులు, మత్స్యకారులకు ఉపాది లభించేదని, దాన్ని కూల్చివేయడంతో వారంతా ఉపాధిని కోల్పోయారని మాజీ మంత్రికి వివరించారు. దీంతో త్వరలోనే వచ్చి చెక్‌డ్యాంను సందర్శిస్తానని తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ వాళ్లు పూర్తిగా బ్లాస్టింగ్‌చేసినట్లుగా కన్పిస్తోందన్నారు. తాము ఎవరిపై వృధాగా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశ్యం కాదన్నారు. చెక్‌డ్యాం కట్టినప్పుడు ప్రస్తుత మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఇక్కడ చెక్‌డ్యాంలు కట్టవద్దని, ఇక్కడ ఉండవద్దని పదేపదే ప్రెస్‌మీట్‌లలో చెప్పాడని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెక్‌డ్యాం ఉంటే ఇసుక తీసుకోవడానికి ఇబ్బంది అవుతుందని చెప్పినట్లుగానే ఎన్నికల తర్వాత కూల్చివేశారన్నారు. వెంకటాపూర్, అడవిసోమన్‌పల్లి, నాగేపల్లి సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో ఈ పని సునాయసంగా చేసి అనుకున్నది నెరవేర్చే అవకాశం దొరికిందని తాను బావిస్తున్నట్లు చెప్పారు. 12లక్షల క్యూసెక్కుల వరద నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడ్డ చెక్‌డ్యాం ఈనాడు ఎలాంటి ప్రవాహం లేకుండా కేవలం లక్ష క్యూసెక్కుల నీళ్లు నిలకడగా ఉంటే ఎలా కూలిపోతుందో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఓడేడ్ బ్రిడ్జి వద్దకు వెళ్లి నాణ్యతలోపం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటి వరకు ఎలా గ్లడ్డర్లు కూలిపోయాయో నిర్ధారించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టును నిర్ధారించలేదన్నారు. కేవలం గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడానికి బ్లాస్టింగ్‌లతో ప్రాజెక్టులను కూల్చివేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోందన్నారు. శత్రుదేశాలు సైతం ఇలాంటి ధ్వంసాలు చేయలేదని, ప్రాజెక్టులు, డ్యాంల మీద ఏనాడు దాడులు చేయలేదని, మన రాష్ట్రంలో ఉన్న మన నాయకులే ప్రజలను ధ్వంసం చేసే విధంగా వారి వ్యవహారిశైలి ఉందని మాజీ మంత్రి చెప్పున్నట్లు ఆయన తెలిపారు. చెక్‌డ్యాంలో నీరు సంవృద్ధిగా ఉండటంతో సుమారు రెండు వందల కుటుంబాలు చేపలు పట్టి జీవనోపాధి పొందారని, రోజుకు వేయి రూపాయలు సంపాదించుకునేవారన్నారు. అలాగే భూగర్భజలాలు పెరిగి రైతుల పంటలకు సాగు నీరు అందేదన్నారు. ఇంత ప్రయోజనం చేకూర్చే చెక్‌డ్యాంను కాంగ్రెస్సోళ్లు ఇసుక దందా కోసం బ్లాస్టింగ్ చేశారన్నారు. ఈ విషయంపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లే మా పరిధి కాదని మంథని పోలీసులు, నాణ్యత లోపం అని రాసిస్టేనే దరఖాస్తు తీసుకుంటామని కొయ్యూరు పోలీసులు చెప్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు,. అధికారులు నాణ్యతా లోపమని ఎలా దరఖాస్తు చేస్తారో పోలీసులకే తెలియాలన్నారు, దరఖాస్తును సైతం పోలీసులే డిజైన్ చేసే పరిస్థితులు వచ్చాయన్నారు. మంథని ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి దోషులను శిక్షించాలని, వెంటనే చెక్‌డ్యాం పునర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

# అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

- గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలి.
- సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**భద్రాచలం, డిసెంబర్ 18 డిడి 9 వార్త**

అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, గంజాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని భద్రాచలం పట్టణ ప్రశాంతతను కాపాడుకుందాం అని కోరుతూ సిపిఎం, ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. భద్రాచలం పట్టణంలో బుధవారం జరిగిన హత్యాకాండను నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భద్రాచలం పట్టణంలో ప్రశాంతత వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి,పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు డిమాండ్ చేశారు. ఇంకా వారు మాట్లాడుతూ దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం భద్రాచలం పట్టణంలో గత 4నెలల కాలంలో రెండు హత్యలు జరగడం, గంజాయి మత్తులో అసాంఘిక శక్తులు ప్రాబల్యం పెరుగుతుండడం దారుణమని అన్నారు. కొద్ది మంది రాజకీయ నేతల అండదండలతో చెలరేగిపోతున్న రౌడీ ముఠాలను అణచివేయడంలో ప్రభుత్వం,పోలీసు శాఖ వైఫల్యం చెందాయని విమర్శించారు. గతంలో భద్రాచలం పట్టణంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదని గత సంవత్సర కాలంగా ఈ రౌడీ మూకలు సంఘ వ్యతిరేక శక్తుల దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సిపిఎం ప్రజా ప్రతినిధులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య లు ఉన్న కాలంలో ఇలాంటి శక్తులకు స్థానం లేకుండా కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఎం బలంగా ఉన్న కాలంలో యువత అభ్యుదయం భావాలవైపు, సన్మార్గంలో నడిచారని నేడు సిపిఎం బలహీనపడుతున్న కాలంలో సంఘ వ్యతిరేక శక్తుల ప్రాబల్యం పెరుగుతుందని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు, అరాచక శక్తులకు భద్రాచలం పట్టణంలో స్థానం ఇవ్వవద్దని, భద్రాచలం పట్టణం ప్రశాంతతను కాపాడుకుందాం అని అన్నారు. బుధవారం హత్యకు గురైన సబ్బా రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పనిచేస్తూ దేశానికి వెలుగులు నింపుతున్న సింగరేణి కార్మికులు

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18; (డిడి 9 వార్త);**



తెలంగాణ లో ఉన్న ఏకైక పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ ఐన సింగరేణిని తెలంగాణ బిజెపి కి చెందిన పార్లమెంటు సభ్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం తెలంగాణ ప్రజలను, నిరుద్యోగులను, సింగరేణి కార్మికులను అవమానపరచడమేనని, వెంటనే తెలంగాణకు చెందిన బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సింగరేణి యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కె విధంగా చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులు ఎంఎండిఆర్ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలు దక్కించుకోవడం వల్ల కార్మికులు, ఉద్యోగులు మరియు దీని పై ఆధారపడి జీవిస్తున్న వేల మంది కుటుంబాలు తీవ్రంగా నష్టపోతారని, నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు రావని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా సామాజికంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కనుక తెలంగాణ లో ఉన్న బిజెపి ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి ఎంఎండిఆర్( మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యలేషన్ యాక్ట్) చట్టం సెక్షన్ 17 కింద సింగరేణి కి బొగ్గు గనుల ను కేటాయించి తెలంగాణ ప్రాంత నిరుద్యోగుల కు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై పెద్దపల్లి ఎంపి వంశీ క్రిష్ణ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి తెలంగాణా లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి దక్కె విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి సింగరేణి కి బొగ్గు గనులు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో అన్ని ప్రజా సంఘాల ను కలుపుకొని బిజెపి ఎం పి ల ఇండ్లను ముట్టడి కార్యక్రమం కు పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు.



## గుమ్మడి సోమయ్య దక్కిన ఫలితం పంచాయితీరాజ్ డైరెక్టర్‌కు మహిళల అభినందనల వెల్లువ

**మంగపేట డిసెంబర్ 17డీడీ వార్త**

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ డైరెక్టర్‌గా నియమితులైన గుమ్మడి సోమయ్యకు మంగపేట మండల మహిళా నాయకురాళ్లు గురువారం ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో భారత జాతీయ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చింతా చంద్రావతి, కమలాపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు పోలసాని సరళా రాణి మాట్లాడుతూ కష్టానికి తగిన ఫలితం లభించిందని, పార్టీని నమ్ముకున్న వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ నిరాశపరచదని అన్నారు. ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పనిచేసిన వారికి ఇలాంటి బాధ్యతలు రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

అనంతరం గుమ్మడి సోమయ్యకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిరే ఙుక, అల్లాడి వైష్ణవి, అమ్మాయక్క తదితర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## ఎస్సై కి ప్రశంసా పత్రం

# అందించిన జిల్లా ఎస్పీ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**




బయ్యారం మండలంలోని రెండో విడత ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా విధులు నిర్వహించినందుకు బయ్యారం పోలీస్ స్టేషన్ నుండి ఎస్సై మైబుభి కి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శబరీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించినట్లు ఎస్ఐ తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో తమకు ఇచ్చిన విధులలో ఎటువంటి ఆటంకాలు, సంఘర్షణలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులను తమ సిబ్బంది సహకారంతో నిర్వహించినట్లు ఎస్సై సంతోషం వ్యక్తం చేశారు.

# డయాలసిస్ సిబ్బంది నిర్లక్ష్యం

**మహాదేవపురం డిసెంబర్ 18 ( డిడి9 వార్త )**



భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపురం సామాజిక ఆసుపత్రి డయాలసిస్ టెక్నీషియన్ రోగుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నాడని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఒక ప్రకటనలో ఆరోపించాడు. డయాలసిస్ టెక్నీషియన్ రోగుల బాధలు అర్థం చేసుకోకుండా కనీసం రోగులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడం రోగులని ఇబ్బంది కలిగించేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మారుమూల మండలమైన మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో డయాలసిస్ ఏర్పాటు చేస్తే సిబ్బంది రోగులను పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిబ్బందిపై చర్యలు తీసుకొని డయాలసిస్ టెక్నీషియన్ ను తొలగించాలని, రోగులకు సేవ చేసే సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# నూతన సర్పంచ్ కు సన్మానం

**కన్నాయిగూడెం (డిడి 19 వార్త);**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బుట్టయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జాడి రాంబాబు సర్పంచ్ గా అఖండ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా వివిధ సంఘం నాయకులు గురువారం ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ జాడి రాంబాబు మాట్లాడుతూ... ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని అన్నారు బుట్టయిగూడెం మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల అధ్యక్షులు ముదురుకోళ్ల భిక్షపతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ధ్యాన శిక్షణ

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**




సింగరేణి యాజమాన్యం అదేశానుసారం అర్జీ.1 జియం కార్యాలయం నందు జియం ఆఫీస్ ఉద్యోగులకు రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారిచే ప్రపంచ ద్యాన దినోత్సవం డిశంబర్ 21 తారీకు సందర్భంగా జియం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాలు నందు మూడు రోజుల ఉచిత అవగాహనా ద్యాన శిక్షణ తరగతులను అహ్మద్ పాషా ట్రైనీ గారు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రామానికి ముఖ్య అతిథిగా యస్ ఓ టు జియం శ్రీ చంద్ర శేకర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉద్యోగులతో ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించి ధ్యానం వలన కలుగు ప్రయోజనాలు వివరించడము జరిగినది. ఈ సందర్భంగా ధ్యానం సంభందించిన క్యూ ఆర్ కోడ్ పోస్టర్ రిలీజ్ చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన యస్ ఓ టు జియం చంద్ర శేకర్ మాట్లడుతూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సమాజంలో ముఖ్యముగా గుడ్ ప్యామిలీ, గుడ్ వర్కర్ గా ద్యానము వలన కలుగు పలితాల గురించి ఈ కార్యక్రమం గౌరవ చైర్మన్ & యండి గారు ఏర్పాటు చేయడం జరిగినదని ఇట్టి దానిని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ ఆచరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని తెలిపారు. ఎటువంటి లాభపేక్ష లేకుండా, ధ్యానం వలన భౌతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలు, మనసును ప్రశాంతం చేసి మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది మెరుగైన ఆరోగ్యాన్ని సింగరేణి ఉద్యోగులకు ఇచ్చుట కొరకు మరియు అసంతృప్తి ఆందోళన తొలగించుట కొరకు ఆనందకరమైన జీవితాన్ని హాయిగా ఉద్యోగులు పొందట కొరకు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి వ్యక్తిగత ప్రతిభా సామర్థ్యాలు వృద్ధి చెందుట కొరకు వారి దినచర్యలో ఇది భాగం కావాలనే ఉద్దేశ్యముతో అరగంట సేపు మూడు రోజులు ధ్యానం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్, Md. అహ్మద్ పాషా గారు, ట్రైనర్ జి సురేష్ కుమార్ గారు, మరియు ఆ సంస్థ వాలంటీర్స్. ఎస్ ఓ టు జి ఎం శ్రీ కే చంద్రశేఖర్, AGM E&M, శ్రీ కె రామ్మోహన్ రావు గారు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇ రాజు ఎఐటియుసి ప్రతినిధి, సి ఎం ఓ ఏ ఐ ప్రతినిధి శ్రీ డి శ్రావణ్ కుమార్, సీనియర్ పెర్సనల్ ఆఫీసర్ హనుమంత రావు, సురేష్ కుమార్, ఏ భాస్కర్ ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# లైంగికఆన్లైన్ వేదింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **చిన్నారులతో ముచ్చట్లు కార్యక్రమంలో ఖమ్మం శిశు సంక్షేమ శాఖ**




**బోనకల్,డిసెంబరు18,(డీడీ9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన 'చిన్నారులతో ముచ్చట్లు'అనే కార్యక్రమాన్ని గురువారం షైన్ హై స్కూల్ లో నిర్వహించారు.ఈ మోటివేషన్ కార్యక్రమాన్ని స్రవంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్రవంతి బాల్య వివాహాలు, మంచి స్పర్శ,చెడు స్పర్శ, మాదక ద్రవ్యాలు, ఆన్లైన్ వేధింపులు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా వంటి విషయాల గురించి, వాటివల్ల నష్టాల గురించి,ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల గురించి వివరించడం జరిగింది.ఇలాంటి వాటికి బానిస అవ్వకూడదని,ప్రమాదం వచ్చినప్పుడు చురుగ్గా ఎలా వ్యవహారించాలి అనే విషయాల గురించి తెలియజేశారు,ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి, ఖమ్మం జిల్లా శిశు సంక్షేమ శాఖకి,స్రవంతికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,అడ్మినిస్ట్రేషన్ పుచ్చకాయల నాగేశ్వరావు,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

- **రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం – రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**డిడి9వార్త / రామగుండం డిసెంబర్ 19:**




ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా,రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు.

రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్* వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు.

'రాజీయే రాజమార్గం 'చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు.

పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు.

తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.

లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు:

ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం.

లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబడుతుంది.

ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది.

ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# విధుల్లో ఒత్తిడికి గురై ఎంపీడీవో మృతి..

**డిసెంబర్ 18 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఎన్నికల విధుల్లో ఒత్తిడికి లోనైన ఎంపీడీవో తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందిన ఘటన వెంకటాపురం మండలంలో చోటుచేసుకుంది కార్యాలయ ఉద్యోగులు, ప్రత్యక్ష సాక్షులు కథనం ప్రకారం హనుమకొండ కు చెందిన జి. రాజేంద్రప్రసాద్ (60) వెంకటాపురం ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్య సమస్యతో దీర్ఘకాలిక సెలవులో ఉన్న ఆయన స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారుల ఉత్తర్వుల మేరకు తిరిగి అక్టోబర్ లో విధుల్లో చేరారు. మండలంలో బుధవారం మూడో విడత ఎన్నికలను పర్యవేక్షించారు. రాజేంద్ర ప్రసాద్ సాయంత్రం కార్యాలయంలో



విధులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు.. వెంటనే ఆయనను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజేంద్రప్రసాద్ గత రెండేళ్లుగా వెంకటాపురం ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తూ సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది నూతనంగా గెలుపొందిన పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశాయి.

**ఎంపీడీవో మృతికి ఆ వాగ్వాదమే కారణమా..?**

మూడో విడత ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం విధులు నిర్వహించిన యంత్రాంగానికి చెల్లించే పారితోషకం విషయంలో తక్కువ ఇస్తున్నారంటూ పలువురు ఆయనతో వాగ్వాదానికి దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురైన ఆయన కార్యాలయ సమీపంలోని టీ స్టాల్ వద్దకు వెళ్లి అక్కడే కుప్పకూలిపోయారు. అసలే అనారోగ్యంతో ఉన్న ఎంపీడీవో యంత్రాంగంతో జరిగిన వాగ్వాదం వలన తీవ్ర ఒత్తిడికి లోనవడం వలన గుండెపోటుతో మరణించారని మండలప్రజానీకం చర్చించుకుంటున్నారు.

# రవివర్మ హత్యపై భగ్గుమన్న భద్రాద్రి

- **గోదావరి బ్రిడ్జిపై భారీ రాస్తారోకో**
- **మూడు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**
- **న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన**
- **నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల డిమాండ్**
- **ఏఎస్పీ హామీతో సద్దుమణిగిన నిరసన**

**భద్రాచలం, డిసెంబర్ 18 (డిడి9 వార్త)**

భద్రాచలంలో మద్యం దుకాణం వద్ద ఘర్షణను ఆపేందుకు వెళ్లి అకారణంగా హత్యకు గురైన సజ్జ రవివర్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం భద్రాద్రి పట్టణం అట్టుడికింది. రవివర్మ మృతితో ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ వందలాది మంది బాధితులు రోడ్డుపైకి వచ్చి భారీ నిరసన చేపట్టారు.

**భారీగా స్తంభించిన ట్రాఫిక్**

కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

గురువారం ఉదయం 9 గంటల నుంచే భద్రాచలం గోదావరి బ్రిడ్జి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై బాధితులు రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ ఆందోళనతో బ్రిడ్జికి ఇరువైపులా సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో రవివర్మ భార్య సొమ్మసిల్లి పడిపోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. "మాకు న్యాయం చేయాలి.. నిందితులను కఠినంగా శిక్షించాలి" అంటూ బాధితులు చేసిన నినాదాలతో బ్రిడ్జి పరిసర ప్రాంతాలు హోరెత్తాయి.

**రంగంలోకి దిగిన ఏఎస్పీ. పారదర్శక విచారణకు హామీ**

పరిస్థితి తీవ్రతను గమనించిన భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ స్వయంగా అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్ వచ్చి హామీ ఇవ్వాలని బాధితులు భీష్మించుక కూర్చున్నప్పటికీ, ఏఎస్పీ వారితో మాట్లాడి కేసులో పూర్తి పారదర్శకత ఉంటుందని హామీ ఇచ్చారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తామని మాట ఇవ్వడంతో కుటుంబ సభ్యులు రాస్తారోకో విరమించారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆందోళన**





అనంతరం బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితులతో మాట్లాడి.. పట్టణంలోని మెయిన్ రోడ్డుపై బెల్టు దుకాణాలు లేకుండా ఎక్సైజ్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేస్తామని, రవివర్మ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంత్యక్రియల కోసం మృతదేహాన్ని పాల్వంచకు తీసుకెళ్లారు.

ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమించిన అనంతరం, రవివర్మ మృతదేహానికి అంబేద్కర్ సెంటర్‌లో ఫ్లెక్సీ కట్టి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని పాల్వంచకు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎరుకల సంఘం నాయకులు, మృతుని బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# మన హక్కుల కోసం పోరాడే వేదిక ...

- **ప్రజాభిప్రాయ సేకరణలో నాగ పెల్లికి తగిన న్యాయం కోసం పోరాటం...**
- **నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్**

**మంథని డిసెంబర్ 18 (డిడి 9 వార్త);**

సింగరేణి 'బాహుబలి గని' (రామగుండం కోల్ మైన్) పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ రామగిరి మండల పరిధిలో 19 న శుక్రవారం [JNTU COLLAGE] లో ఏర్పాటు చేయనున్నట్లు నాగపల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ అన్నారు. సింగరేణి సంస్థ కొత్తగా ప్రతిపాదించిన భారీ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (దీనిని బాహుబలి గని అని కూడా పిలుస్తున్నారు) ఏర్పాటుపై, కాలుష్య నియంత్రణ మండలి మరియు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 'పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ' (Public Hearing) నిర్వహిస్తున్నారు. దీనిని మన గ్రామం తరుపున మన ఊరి భవిష్యత్తు, మన భూములు, పర్యావరణం మరియు మన పిల్లల ఉద్యోగవకాశాల గురించి అధికారులకు మన అభిప్రాయాన్ని, అభ్యంతరాలను గట్టిగా చెప్పడానికి ఇదే సరైన వేదిక. కావున, రైతులు, యువకులు, కులవృత్తుల వారు మరియు గ్రామ పెద్దలందరూ ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలి అని వారు కోరారు.






# భద్రాచలంలో శాంతిభద్రతలను పరిరక్షించాలి

- **ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీతాలక్ష్మి**

**భద్రాచలం డిసెంబర్ 18 డిడి9 వార్త**

గంజాయి మద్యం మత్తుకు యువత బానిసలుగా మారి విచక్షతను కోల్పోయి దాడులు హత్యలు చేస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని భద్రాచలంలో రోజురోజుకీ గాడి తప్పుతున్న శాంతి భద్రతలను కాపాడాల్సిందే బాధ్యత పోలీస్ అధికారులపై ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక చందద్రావు భవనంలో జరిగిన ఐద్వా పట్టణ కమిటీ సమావేశానికి నాదెళ్ల లీలావతి అధ్యక్షత వహించగా డి సీతాలక్ష్మి పాల్గొని మాట్లాడారు. పట్టణ వ్యాప్తంగా ప్రతి వీధిలో బెల్ట్ షాపులలో మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. గంజాయి కట్టడి చేయడంలో కూడా అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఒక సంవత్సర కాలంలోనే మూడు హత్యలు జరిగాయి అంటే భద్రాచలంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో దిగజారి పోయాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని శివారు కాలనీలలో ఇటువంటి విపత్కర పరిస్థితులు మరింతగా పెరిగిపోతున్నాయని మహిళలు యువతులు సాయంత్రం ఏడు గంటలకు దాటితే బయటికి వెళ్లే పరిస్థితి కూడా ఉండటం లేదని ఆమె అన్నారు. వెంటనే పోలీసు ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని పట్టణ వ్యాప్తంగా పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని శాంతిభద్రతను పరిరక్షించాలని కోరారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పూర్ణిమ గౌతమి నాయకులు సుబ్బలక్ష్మి రాధా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో వరుస హత్యలకు మద్యం, గంజాయే కారణం



- ఆదివాసి నేత రమణకుమారి ఆందోళన
- స్లమ్ ఏరియా యువతనే టార్గెట్ చేస్తున్న ముఠాల
- దక్షిణ అయోధ్య ప్రతిష్టను దెబ్బతీస్తున్న గంజాయి స్మగ్లర్లు
- తక్షణమే నిఘా పెంచి శాంతిని కాపాడాలని డిమాండ్.

**భద్రాచలం డిసెంబర్ 18 డిడి9 వార్త**

వరుస హత్యలతో భద్రాచలం ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైందని గంజాయి మద్యం షాప్ ల వలన యువకులు చెడు మార్గం పడుతున్నారని కచ్చితంగా గంజాయి మద్యం మహమ్మారిపై కొరడా ఝులిపించాలని ఉన్నతాధికారులను మహాజన సమితి ఆదివాసి మహిళ రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఒక ప్రకటనలో కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గాంచిన ప్రదేశమని ఈ ప్రాంతానికి అనేక ప్రాంతాల నుంచి ఈ ప్రదేశాన్ని చూడటానికి భక్తులు పర్యటకులు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో గంజాయి స్మగ్లర్లు అలాగే మద్యం సిండికేట్ వ్యాపారస్తులు ఈ ప్రాంత ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని భద్రాచలం ప్రజల మనోభావాలను ప్రశాంతత గల వాతావరణాన్ని తునాతునకలు చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు స్లం ఏరియా పిల్లలను టార్గెట్ చేసి కొంతమంది వారి చీకటి వ్యాపారాలకు ఉపయోగించుకుంటున్నారని ఆ దొంగల ముఠాను పోలీసులు పట్టుకొని ఈ ప్రాంతంలో సమూలంగా గంజాయి మద్యం అమ్మకాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో భద్రాచలంలో గ్యాంగ్ వారు జరుగుతున్నాయని ఇవి కేవలం మద్యం గంజాయి మత్తుల్లోనే జరుగుటం అధికారులు చూసి చూడనట్టు పోవడం వలన పెట్రేగిపోతున్నారని ఆమె అన్నారు నడిరోడ్డున సినిమా పక్కిలో యువకులు అతి కిరాతకంగా హత్య గావించడం భద్రాచలానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని ఆమె ఆవేదన చెందారు వరుస హత్యలతో భద్రాచలానికి ఉన్న చరిత్ర కనుమరుగవుతుందని అలాగే పట్టణం ప్రజలు వరుసహత్యలతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఆమె తెలిపారు ప్రతి కాలనీలో యువకులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు తక్షణమే బార్ షాపులను బందు చేయాలని గంజాయి స్మగ్లర్ దారులపై నిఘా వర్గాలు సంపూర్ణంగా పనిచేసి మూలాల పైన దాడి చేయాలని భద్రాచలం ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రతి హత్యల వెనుక ఎవరి హస్తముందో సమగ్ర దర్యాప్తు నిర్వహించి వారిపైన కఠినమైన చర్యలు చేపట్టి భద్రాచలాన్ని కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## అటవీ మార్గం పూర్తిగా మూసివేసిన అధికారులు..

**మణుగూరు.డిసెంబర్ 18 (డి డి 9వార్త)**

ఇసుక రవాణా కోసం అనుమతులు లేకుండా రిజర్వ్ ఫారెస్ట్ గుండా నిర్మించిన రహదారిని ఫారెస్ట్ అధికారులు పూర్తిగా మూసివేసారు. డి డి 9వార్త వరుస కథనాలతోస్పందించిన అధికారులు రహదారికి సరైన అనుమతులు లేవని గుర్తించి అటవీ ప్రాంతంలో గేట్లను ఏర్పాటు చేసి మార్గాన్ని పూర్తిగా మూసివేసారు. ఎవరైనా అతిక్రమించి అటవీ మార్గం గుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వీరభద్రారం పంచాయతీ కైవసం చేసుకున్న బి.ఆర్.ఎస్

**డిసెంబర్ 18 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామ పంచాయతీ ఎన్నికలలో BRS బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సోలం ఓంపతి భారీ మెజారిటి గెలుపొందిన సందర్భంగా ములుగు సీనియర్ నాయకులు గుడవర్తి నర్సింమూర్తి గారిని మార్యాదపూర్వకంగా కలవటం జరిగింది.ఈ సందర్భంగా అయన మాటాడుతూ గెలుపుకు కష్టపడినా ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలుపుతూ కార్యకర్తలకు అన్ని విషయాలలో కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇస్తు అభినదించటం జరిగింది.





# మడకం సుభద్ర విజయంతో మొరుమూరు జీపీ లో సంబరాలు

- కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

**వాజేడు,డిసెంబర్ 18,(డిడి9 వార్త)**

మోరుమూరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మడకం సుభద్ర విజయాన్ని పురస్కరించుకొని ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పంచాయితీ పరిధిలోని సుమారు 500 మంది కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ వీధులంతా కాంగ్రెస్ జెండాలతో ముస్తాబై, నినాదాలతో మారుమ్రోగాయి. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదంతో సాధించిన ఈ విజయం గ్రామ అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు నాయకులు.

ఈ విజయోత్సవ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు మల్లె దుర్గారావు సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోరుమూరు గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని తెలిపారు.

సర్పంచ్ మడకం సుభద్ర మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను ఘనంగా జరిపారు.

## జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత కు వినతి పత్రం అందించిన సామాజిక కార్యకర్త కర్నె రవి..

**మణుగూరు.డిసెంబర్ 18 (డి డి 9వార్త)**

మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి మణుగూరు మరియు పరిసర గిరిజన గ్రామాల్లో ఏళ్లుగా పరిష్కారం కాని పౌర, ఉపాధి, ఆరోగ్యం మరియు విద్య సమస్యలపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి సమగ్ర వినతిపత్రం సమర్పించారు.

ఈ వినతిలో ప్రధానంగా మణుగూరు మున్సిపాలిటీని మణుగూరు మెజర్ గ్రామ పంచాయితీగా మళ్లీ మార్చాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీగా మారిన కారణంగా చినరాయిగూడెం, కమలాపురం, అన్నారం, రాజుపేట తదితర గిరిజన గ్రామాలకు 100 రోజుల ఉపాధి హామీ పథకం (MGNREGS)తో పాటు గ్రామ పంచాయితీ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన తెలిపారు.



అలాగే, గత సుమారు 20 సంవత్సరాలుగా మణుగూరులో సరైన స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం వల్ల ప్రజాస్వామ్య హక్కులు కోల్పోయి పరిపాలనా నిర్లక్ష్యం నెలకొందని వినతిలో పేర్కొన్నారు.

ఇక కాళీమాత ఏరియా-గాంధీనగర్‌లో సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల ఏర్పడుతున్న తీవ్ర దుమ్ము, ధూళి కాలుష్యం ప్రజల ప్రాణాలను ముప్పుకు గురి చేస్తోందని తెలిపారు. సింగరేణి ఓసీ గనులు ఒకవైపు, బీటీపీఎస్ రైల్వే ట్రాక్ మరోవైపు ఉండటంతో ప్రజలు ఉపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మరణాలు సంభవిస్తున్నాయని వివరించారు. ఈ ప్రాంతాన్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాదకర జోన్‌గా ప్రకటించినప్పటికీ, 2016లో జాయింట్ కలెక్టర్ విచారణలో పునరావాసం సూచించినా ఇప్పటివరకు చర్యలు లేకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు.

అదేవిధంగా మణుగూరులో మంజూరైన జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను అడవి ప్రాంతానికి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎస్సీసీఎల్, బీటీపీఎస్ వంటి పరిశ్రమల వల్ల ప్రాక్టికల్ శిక్షణకు అనుకూలంగా మణుగూరులోనే కళాశాల కొనసాగాలని కోరారు. కళాశాల కోసం బీటీపీఎస్ నుంచి మంజూరైన రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కర్నె రవి శ్రీమతి కవిత గారిని కోరుతూ:

మణుగూరు మున్సిపాలిటీని మెజర్ గ్రామ పంచాయితీగా మార్పు చేయాలి

గిరిజన గ్రామాలకు 100 రోజుల ఉపాధి హామీతో పాటు గ్రామ పంచాయితీ పథకాలు పునరుద్ధరించాలి


పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

గాంధీనగర్ కాలుష్య బాధితులకు తక్షణ న్యాయం చేసి పునరావాసం కల్పించాలి జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను మణుగూరులోనే కొనసాగించాలి అని విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ మరియు ఉపసర్పంచులను సన్మానించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మణుగూరు.డిసెంబర్ 18 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో... రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు సారథ్యంలో గెలిచిన మణుగూరు మండల, సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు మరియు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ గార్లను శాలువాలతో సన్మానించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరునాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సామ శ్రీనివాస్ రెడ్డి, పోలమూరి రాజు, AM చారి,గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, భాగం రవి, ఎండి యాకూబ్ అలీ, నీలకంటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, పల్లపు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు...






# ప్రజాస్వామ్యానికి పాతర

- రాజకీయ విలువలు కనుమరుగవుతున్నాయి
- పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు చాలా దారుణం.
- రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు
- సింగరేణిని ప్రైవేటు వారికి అప్పగించే కుట్ర జరుగుతోంది
- జనం బాట కార్యక్రమంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**డిడి 9 వార్త మణుగూరు :** రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పు అత్యంత దారుణమైందని, ఇది రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా ఉందని ఆమె మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని తెలంగాణ జాగృతి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ఎంజీ రోడ్ మార్కెట్ ప్రాంతంలో జాగృతి నియోజకవర్గ ఇన్ ఛార్జీ జగదీశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి జెండాను కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ అనర్హత వేటు వేసిన శేషనసభ్యుల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పు పై తీవ్రంగా విమర్శించారు, రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు లేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. ముందుగా ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు మండలం సత్యనారాయణపురంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే హజ్రత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాను కల్వకుంట్ల కవిత సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మత సామరస్యం తెలంగాణ సంస్కృతికి పునాది అని హజ్రత్ నాగుల్ మీరా దర్గా అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి"అని డిమాండ్ చేసారు అనంతరం జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం జిల్లాలోని శ్రీ స్నేహలత సంధ్యలత ఆశ్రమంలో వృద్ధులతో కలిసి భోజనం చేసిన కవిత, వృద్ధుల సంక్షేమంపై ప్రభుత్వానికి సరైన దృష్టి లేదన్నారు. సింగరేణి అంశంపై మాట్లాడుతూ,సింగరేణిని ప్రైవేటు వారికి అప్పగించే కుట్ర జరుగుతోంది అని కనీసం కొత్త బొగ్గు బ్లాకులు కూడా కేటాయించడం లేదు అని ఆమె మండిపడ్డారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని కల్వకుంట్ల కవిత సందర్శించి, రోగులు, డాక్టర్లు, వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలోని సదుపాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మణుగూరులో ఇటీవల మృతి చెందిన జాగృతి నాయకురాలు మల్లీశ్వరి కుటుంబ సభ్యులను కల్వకుంట్ల కవిత గారు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

